


# రాజ్ మేరీ

సి. మణి

రాజ్ మేరీకి, నాకు స్నేహం విచిత్రంగా అయింది. మేరీ నేను సమ వయస్కులం కాదు. ఏక కులస్థులం కాము కదా కనీసం క్లాసుమేట్సుకూడా కాము. అదే మా స్నేహంలోని విచిత్రం: నేను సెకండ్ బి. ఎ. చదివే రోజుల్లో మేరీ సెకండరీ గ్రేడ్ ట్రయినింగ్ ఫస్టియర్ చదివేది నేను చదివే కాలేజీలో బేబీస్ క్లాస్. హైస్కూల్, ట్రయినింగ్ స్కూల్ కాలేజీదాకా అన్నీ వున్నాయి. మా కాలేజీ ప్రక్కనే ట్రయినింగ్ క్లాసెస్ మేరీ అందులో చదివేది. ఒకరోజు కాలేజీ అవగానే ఇంటికి బయలుదేరాను. నేనింకా కాంపౌండ్ దాటకుండానే "మిస్ రాధా" అని వినపడింది. ఆ పరిచయం లేని కంఠం విని ఎవరాని వెనక్కు తిరిగి చూశాను. సుమారు 28, 30 సం॥వున్న యువతి నా కేసిచూస్తూ నవ్వుతూ "నేనే పిలిచానండి. మీకేమీ అభ్యంతరం లేకపోతే నా రిక్షాలో మీరుకూడా వస్తే సంతోషిస్తాను. అంత చొరవతీసి కొన్నందుకేమీ అనుకోవద్దు"

# లూడ్ మేరీ

అంది. కనీసం ముఖపరిచయమయినా లేని ఆమె ఆహ్వానం విని నాకు ఆశ్చర్యం వేసింది. ఆవిడ ముఖం చూడగానే ఆ క్షణంలోనే ఆవిడ నన్ను ఆకర్షించింది. ఆమెమీద గౌరవం ఏర్పడింది. నేను ఆమె వద్దకు వచ్చి ఏదో అనబోయేంతలో "మీరడిగే ప్రశ్న నాకు తెలిసింది లెండి. మీరెవరు. నన్నింత చొరవగా పేరుపెట్టి పిలిచారు. నేను మీకెల్లా తెలుసు' అనేగా అంది." నా మనసులోని విషయాన్ని గ్రహించి ఆవిడంత విపులంగా స్పష్టంగా అడిగినందుకు సిగ్గుతో తల వంచుకొన్నాను. ఆవిడె మాటల్లా బయటపడిపోయినందుకు "దానికంత సిగ్గుపడవలసిందేమీ లేదు రాధా... సహజంగా అల్లాంటి పరిస్థితులలో అందరికీ కలిగే అనుమానమే నీకు కలిగింది. నిన్నింత చొరవగా పిలిచి నీతో ఇంతిదిగా వాగేస్తున్నందుకు నేనే సిగ్గుపడాలి. ఇంకొకటి నిన్నింత చొరవగా నువ్వు, నువ్వు అనేస్తున్నాను. నా కంటే చిన్నదానివని అల్లా పిలుస్తున్నాను నీకేమయినా అభ్యంతరమా రాధా" అంది "అబ్బే నాకేం అభ్యంతరం లేదండి నా కంటే పెద్దవారు నన్నలా ఏకవచన ప్రయోగంతో పిలిస్తేనే నాకిష్టం నన్ను మన్నించవలసిన అవసరం లేదు లెండి" అన్నాను.

రిక్షాలో వెడుతూ మాట్లాడుకుందాం రా అంటూ "నేనేమో అనబోతే వినిపించుకోకుండా నా చెయ్యి పట్టుకు రిక్షా దగ్గరకు తీసివెళ్ళి ముందు నన్నెక్కమని తరువాత ఆమె ఎక్కి నా ప్రక్క కూర్చుంది. ఆమె అంత ఆప్యాయంగా పిలిచి రమ్మంటే ఆమె మాటను తీసివేయలేకపోయాను. "నీ అనుమానం ఇంకా తేలలేదుకామోః నీ వెల్లా తెలుసో నాకని. నీవు నాకు బాగా తెలుసు. అంతేకాదు నీ పేరు మీ ఇల్లు కూడా తెలుసు. అదెల్లాగంటావా నేను రోజూ మీ ఇంటి ముందరనుండే వెళ్ళాలి. మీ ఇల్లు దాటాకా కొంచెం దూరంలోనే మా యిల్లు. నీవు మీ ఇంట్లోంచి రావడం ఒకసారి చూశాను. ఆ విధంగా మీ ఇల్లు తెలుసు. ఇక పేరంటావా కాలేజీలో నీ ఫ్రెండ్స్ నిన్ను పేరుతో పిలవగా విన్నాను. నీ గురించి ఎందుకంత తెలుసుకున్నానో తెలుసా... మొదటిసారి నిన్ను చూడగానే నాకెందుకో నీమీద అభిమానం కలిగింది. ఎందుకని అడిగితే చెప్పలేను. ఒక్కొక్కళ్ళను చూస్తే అల్లాంటి అభిప్రాయం కలుగుతుంది. ఒక్కొక్కళ్ళను చూస్తే ద్వేషంకూడా కలుగుతుందనుకో. అది వేరే సంగతి. అదేమిటో కాని నిన్ను ఒక్కరోజు చూడకపోయినా నా కెల్లాగో వుంటుందా రోజు. ఎల్లాగయినా నిన్ను కలుసుకొని నీతో పరిచయం ఏర్పరచుకోవాలని రోజూ నా రిక్షాలో నిన్ను తీసికెళ్ళాలని అనుకొన్నాను. అది ఈ రోజుకు వీలుపడింది. నీతో స్నేహితులెవరూ లేకుండా ఒక్కర్తివీ వెళ్ళడం చూసి గబగా వచ్చి నిన్ను పిలిచాను. మరీ అంత చొరవ తీసికొన్నందుకు క్షమించు" అంది. నేనింకా ఆశ్చర్యపోతూ "ఇందులో క్షమించడానికేముంటుందండీ కాని నన్నింతగా అభిమానించి, పరిచయం చేసుకోవడానికి నాలో వున్న గొప్పతనం. ప్రత్యేకత. ఆకర్షణా ఏమిటో ఆశ్చర్యంగా వుంది" అన్నాను. "ఏమో ఎవరికి కనపడని ఆకర్షణా ప్రత్యేకతా నీలో నాకు కనిపించాయేమో. ఏమయినా నిన్ను చూస్తే నాకు ఎంతో అభిమానం, ఆత్మీయతగా వుంది. నువ్వు మాత్రం నన్నొక స్నేహితురాలిగా ఎంచుకుంటే నేను చాలా సంతోషిస్తాను. నీ చలాకీతనం, ఎప్పుడూ నవ్వుతూ అందరినీ నవ్విస్తూ ఆనందంగా, అందంగా వుండే నీ ముఖం చూస్తే నా బాధలన్నీ మర్చిపోయి మనస్సుకు శాంతిగా వుంటుంది ఎందుకో. అందుకే నిన్ను స్నేహం చేసుకోవాలని ఆతృతపడ్డాను." అంటూ దీర్ఘంగా నిట్టూర్చింది.

ఆమె జీవితంలో ఏదో బాధ తీరని లోటు వున్నట్లనిపించింది. ఆవిడ నన్నంతగా అభిమానిస్తున్నందుకు ఎంతగానో సంతోషించాను ఆవిడ మీద నాకు సదభిప్రాయం ఏర్పడింది. "మీ పేరేమిటో, మీ గురించి ఏమీ చెప్పారు కాదు" అన్నాను. "నా పేరు లూడ్ మేరీ, నేనిక్కడ ట్రయినింగ్ స్కూల్లో సెకండరీ గ్రేడ్ ట్రయినింగ్ ఫష్టియర్ చదువుతున్నాను. నా వయస్సునుబట్టి ఇప్పుడినికి చదువేమిటనుకోవచ్చు. నేను స్కూల్ఫైనల్ ప్యాసయి చాలా ఏళ్ళయింది. ఇప్పుడు మళ్ళీ కొన్ని పరిస్థితుల ప్రాబల్యం వలన చదవవలసి వచ్చింది." అంది. ఆ క్షణంలో ఆమె ముఖంలో బాధ విచారం నాకు స్పష్టంగా కనిపించాయి. ఆవిడ మనస్సులో ఏదో విపరీతమయిన బాధ కలచివేస్తోంది. అందులో సందేహంలేదు. కాని ఆ బాధేమిటో అడిగే చొరవ. చనువు నాకింకా ఏర్పడలేదు. పరిచయమయి గంటయినా అవలేదు. ఆ పరిస్థితులలో ఆవిడ స్వవిషయాలు చెప్పడానికామె ఇష్టపడకపోవచ్చు! అందుకని టాపిక్ మార్చాను. ఇతర విషయాలు మాట్లాడుకుంటుండగానే ఇంతలో మా యిల్లు వచ్చేసింది. నేను దిగి థాంక్స్ చెప్పి ఇంట్లోకి వెడుతోంటే మేరీ "రాధా రేపు ఉదయం స్కూలుకు వెడుతూ వస్తాను. నా రిక్షాలో నా కాలేజ్ కి వద్దువుగాని రెడీగా వుండు" అంటూ నేను చెప్పేది వినకుండా తొందరగా వెళ్ళిపోయింది. ఆ తరువాత "మీ కెందుకు శ్రమ నేనెల్లాగూ కాలేజ్లో మిమ్మల్ని కలుసుకుంటాను కదా" అంటే వినకుండా రోజూ ఆమె రిక్షాలోనే నన్ను కాలేజీకు తీసికెళ్ళి ఇంట్లో దించేది.

ఆ విధంగా మా పరిచయం వృద్ధియింది. తరువాత మాటల సందర్భంలో ఆమె గురించిన వివరాలు చెప్పింది. ఆవిడ భర్తకు విశాఖపట్నంలో ఉద్యోగమని వారికి ముగ్గురు పిల్లలని చిన్న పిల్లాడికి నాలుగు ఏళ్లట. మేరీ భర్త అక్కడ, ఆమె ఇక్కడ పిల్లలను పెట్టుకోడానికే ఏదో బలవత్తరమయిన కారణం వుండవచ్చని బహుశాః ఆవిడ బాధ కదే కారణమని అనుకున్నాను. ఆవిడంతకంటె వివరాలేమీ చెప్పలేదు. ఆ విషయం ఆవిడని తరచి అడగలేకపోయాను. సమయం వచ్చినపుడు ఆమే చెపుతుందని వూరుకున్నాను.

ఒకరోజు ఆవిడ రాలేదు. ఆ మర్నాడు చాలా విచారంగా వచ్చింది. సాయంత్రం ఇంటికెళ్లేటప్పుడు ఆమె విచారానికి కారణమేమిటని అడిగాను. మేరీ విచారంగా "మా చిన్న బాబుకు జ్వరంగా వుంది. అందుకే నిన్న రాలేకపోయాను. ఈ రోజు ఇంకా తగ్గలేదు! ఈ రోజుకూడా శలవు పెడతానంటే మా అమ్మగారు ఇక్కడుంటే అల్లా కన్నిళ్ళెట్టుకుని అన్నమయినా తినకుండా కూర్చుంటావు స్కూలు కెడితే నన్నా కాస్త బాధ మర్చిపోతావు. నేను బాబు దగ్గరుండి చూసుకుంటాలే నువ్వు స్కూలుకెళ్లు అని నన్ను బలవంతంగా పంపారు. ఈ రోజు స్కూలుకొచ్చాను కాని నా మనసంతా ఇంటి దగ్గరే వుంది బాబుకెల్లాగ ఉందోనని. రాధ నాదొక దుఃఖపూరిత జీవితం. నా మనసా, నా హృదయపూర్వకంగా ప్రేమించే నా భర్తకు దూరమయ్యాను. ఏ జన్మలోనో నేను చేసిన పాపం ఈ జన్మలో నా ప్రియభర్తనుండి విడదీసింది. ఆ బ్రతుకే అంతం చేసుకోలేక నా పిల్లల గురించి జీవచ్ఛవంలా జీవిస్తున్నాను. నా ఆశాకిరణాలు, నా ఊపిరి అంతా నా పిల్లలు. అల్లాంటికి వారికేమయినా వస్తే నా ప్రాణం ఎంతగానో కొట్టుమిట్టాడుతుంది. వాళ్ళను చల్లగా చూడమని భగవంతుని ఎప్పుడూ ప్రార్థిస్తూ వుంటాను. బాబుకు తగ్గే దాకా నా మనసు కుదుటపడదురా!..." అంది. "అల్లా అంతగా బాధపడకండి మేరీ ... మీ బాబుకు తొందరలోనే నయమవుతుంది. మీరే అంతగా బాధ పడి, బెంగయి పోతే పెద్దవారు మీ అమ్మ, నాన్నగారు ఇంకెల్లా వుంటారు చెప్పండి. కొంచెం ధైర్యంగా వుండండి. మీ మనస్సు చాలా మంచిది. మీకు భగవంతుడెప్పటికీ అన్యాయం చేయడు అన్నాను. అంత కంటె నేనే మన




## లూజ్ మేరీ

(23 వ పేజీ తరువాయి)

పించింది. నా సర్వస్వం అనుకొన్న మనిషి పరాయి మనిషయిపోతే మనస్సు ఎన్ని ముక్కలవుతుందో ఎల్లా వర్ణించగలను రాధా! మొండి అభిమానంతో అక్కడినుండి నాన్నగారి వద్దకు ఆ రోజే వెళ్ళిపోదామనుకొన్నాను. కాని నేను దురదృష్టవంతురాలిని వారివద్ద నుండటానికి అర్హురాలినే కాని పిల్లలను తండ్రి ప్రేమకు ఎందుకు దూరం చేయడం అనుకొని అభిమానాన్ని చంపుకొని అక్కడే వుండటానికి నిశ్చయించుకొన్నాను. కాని నన్నింట్లో వుండనివ్వలేదు ఎలిజబెత్. నన్ను ఇంట్లోంచి పంపించేసేదాకా అన్నం నీళ్ళు ముట్టలేను. నా మీద ఇకా వున్న స్వల్పమయిన అభిమానంతో అప్పటిదాకా అక్కడ నేనుండటానికి ఒప్పుకొన్న విల్సన్ ఆమె అట్లా మొండికేసేసరికి నన్ను పూర్తిగా ఇంటినుండి వెళ్ళగొట్టారు. నాకుగా నేను ఆ యింటి మీద వున్న అధికారాన్ని చేజిక్కించుకో గలను. భార్య వుండగా రెండవ పెళ్ళి చేసుకున్నందుకు నేను కేసు పెడితే అతని ఉద్యోగం పోవచ్చు. కాని దౌర్జన్యంగా నా అధికారం చూపించి అతని వద్ద ఎల్లా వుండగలను? మనిషి మీద సహజంగా ప్రేమ వుండాలే కాని బలవంతంగా వున్నందువల్ల ప్రయోజనమేమిటి? ఆ విషయం వల్లనే నాన్నగారు కేసు పెడతానంటే నేనే వద్దన్నాను. ఎప్పటికయినా ఎలిజబెత్ వ్యామోహం నుండి బయటపడి నన్ను తీసికెడతాడనే ఆశపడుతున్నాను. అప్పుడు నేను హృదయపూర్వకంగా నవ్వగలను. ఆనందంగా వుండగలను. అప్పటి వరకు ఇలా జీవిస్తూ ఆ రోజుకోసం ఆతృతగా ఎదురు చూస్తూ వుంటాను. చాలా రోజులు అన్నం నీళ్ళు ముట్టకొక నా సంసారం ఇల్లా విచ్ఛిన్నమయినందుకు బెంగతో ఏడుస్తూ వుండేదాన్ని. ఆఖరుకు పెద్దవాళ్ళయిన అమ్మ, నాన్నగార్లను నా మూలంగా బాధ పెట్టడం భావ్యంకాదని పిల్లల్ని చూసుకొంటూ లోపలెంత బాధగా వున్నా పైకి వాళ్ళందరి గురించి ఇల్లా వుండగలుగుతున్నాను. ఊరికే కూర్చుంటే పిచ్చిగా ఆలోచిస్తూ కూచుంటున్నానని నాన్నగారు ట్రయినింగు అవమంటే మళ్ళా చదువు కొనసాగిస్తూ ఆ వ్యాపకంలో కొంత వరకయినా మర్చిపోగలుగుతున్నాను. నీ పరిచయంతో కొంత బాధను మర్చిపోగలిగాను. కాని రాధా ఒక్కటి మాత్రం నిజం. నేను నా జీవితాంతం విల్సన్‌ను ప్రేమిస్తూనే వుంటాను. అతను మా అనుబంధాన్ని అంత తేలిగ్గా తెగ్గొట్ట గలిగాడు గాని నేను ఆ మనిషి ఎంత మారినా, నా యెడల ఎంత ఘాతకం తలపెట్టినా నాకు అతని యెడల కల ప్రేమ వీసమయినా తరగదు. అంతేకాదు ఎప్పటికయినా మేరీ నా దగ్గరకు వచ్చేయి అంటే తక్షణం రెక్కలుకట్టుకొని అతని సమక్షంలో వ్రాలితే, ఆ పిలుపుకోసమే నేను వేచివున్నాను. ఆ రోజు రావచ్చనే ఆశ కూడా నాకుంది." అంటూ ఆవేశంగా ముగించింది.

నాకమితమయిన ఆవేశం వచ్చింది. ఆమెంత హృదయాధికంగా ప్రేమించే విల్సనంటే నాకసహ్యం వేసింది. "మేరీ మీరేమన్నా అనుకోండి కాని విల్సన్ అంత కసాయిగుండె వాడిని మీరింకా ఎందుకభిమానిస్తున్నారో నాకాశ్చర్యంగా వుంది. అతను మీ ప్రేమకు అర్హుడుకాదు. ఇంత నిర్మలమయిన, నిశ్చలమయిన మనస్సుతో అతన్నలా ఆరాధిస్తుంటే ఆ మూర్ఖుడు గ్రహించలేనంటే అతనెలాంటివాడో అర్ధమవుతోంది. అసలు మీ మంచితనమే దీనికంతటికీ కారణం. ఆనాడే మీ అధికారాన్ని వినియోగించి మీస్థానాన్ని నిలబెట్టుకోవలసింది. అసలు ఈనాడు అతను వచ్చి రమ్మని ప్రార్థించినా మీరు వెళ్ళద్దు అన్నాను. "నీకు తెలియదు రాధా భార్యాభర్తల అనుబంధమంత తేలిగా విడదీస్తే విడేదికాదు. అందులోను విల్సన్‌ను నేనెంతగానో ప్రేమించా. అతను స్వతహాగా చాలామంచివాడు. నన్ను ఎంతో ప్రాణంగా ప్రేమించి అభిమానించాడు. ఏవో దుష్టశక్తులు మమ్మల్నిలా ఈనాడు విడదీశాయికాని కేవలం అతనివల్లకాదు నాకిలాటి గ్రహాల్లోను. జాతకాలలోనూ బాగా నమ్మకముంది. ఎంతమందో జ్యోతిష్కులను కలుసుకొన్నాను. వారిని నాభర్తను నేను చేరగలనా అని అడిగేను అందరూ చేరగలననే చెప్పారు. అందుకే ఎప్పటికయినా నేను విల్సన్‌ను చేరగలననే ఆశమీదనే వున్నాను. ఇల్లాంటి జ్యోతిష్కుల మాటలు మానాన్నగారు నమ్మరు. అందుకే నేను జ్యోతిష్కులను కలుసుకొన్న సంగతి మానాన్నగారికి చెప్పలేదు. నీకునవ్వు రావచ్చు నా పిచ్చినమ్మకానికి. ఏదో నానమ్మకం నాది. మానాన్నగారికున్న ఆస్తి నాకున్న నగలతో మాకు గడవకపోదు. కాని ఒక వ్యాపకం వుంటే మంచిదని ట్రయినింగ్ అవుతున్నా. నువ్వు చెప్పురాధా నేను నా ఆత్మవిశ్వాసంతో నా విల్సన్‌ను పొందగలనంటావా అంటూ కన్నీళ్ళు తుడుచుకొంది మేరి. మీరంతలా నమ్మకం కలిగి వున్నందుకయినా తప్పక ఆరోజు వస్తుంది. అంటూ లేచాను. బాగా చీకటి పడిపోయింది. మేరీ నేనెడతాను మా అమ్మగారు నాకోసం చూస్తూవుంటారు అంటూ బయలుదేరాను. రిక్షాలో వచ్చి దిమ్మ దిగబెడతా నుండు అంటూ నేనొక్కర్తినీ వెళ్ళిపోతాలెండి అంటే వినిపించుకోక నన్ను ఇంట్లో దించి ఉదయం వస్తా రెడీగా వుండమంటూ తిరిగి వెళ్ళిపోయింది మేరీ.




డిజైన్ పచ్చిగోళ్ళ సుబ్బారావు, కాకినాడ-3

అల్లా తరచు వాళ్ళింటికి వెళ్ళేదాన్ని. పిల్లలు నే వెడితే ఆంటీ ఆంటీ అని వదిలేవారుకారు. వాళ్ళమ్మగారు, నాన్నగారు ఆప్యాయంగా పలకరించేవాళ్ళు. అల్లా ఏమీ మార్పులేకుండా రెండేళ్ళు గడిచాయి. ఫైనల్ పరీక్షలు దగ్గరకు రావడంవల్ల మేరీని తరచూ కలుసుకోలేకపోయేదాన్ని ఏదో హడావిడిగా కాలేజీకి వెళ్ళి సాయంత్రం అవర్సు లేకపోతే మేరీకోసం చూడకుండా ఇంటికొచ్చేసి చదువుకునేదాన్ని. అల్లాగే ఉదయం కూడా తొందరగా వెళ్ళిపోవడంతో ఒక్కపూటయినా మేరీని కలుసుకోలేకపోయాను. ఒకరోజు శలవ రోజున కూర్చుని చదువుకొంటోంటె మేరీ హడావిడిగా "రాధా... రాధా..." అంటూ వచ్చింది. మేరీ మీరా రండి .. ఈ మధ్య సరిగ్గా కలుసుకోవటంలేదు మనం. ఏమిటి విశేషాలు అంత హడావిడిగా వచ్చారు. అన్నాను. "రాధా విల్సన్ వద్ద నుంచి ఉత్తరం వచ్చింది అన్నది. ఆనందంగా. నేనుకూడా సంతోషంగా అలాగా... చాలా సంతోషం! ఏమని వ్రాశారు. మిమ్మల్ని రమ్మని వ్రాశాడనుకొంటా అన్నాను. రమ్మని వ్రాయలేదనుకో పిల్లలు. నీవు కులాసాగా వున్నట్లు తలుస్తాను. నేను ఎలిజబెత్ క్షేమం. పిల్లలుబాగా చదువుతున్నట్లు తలుస్తాను. పిల్లలకి శలవలియగానే ఒకసారి పంపు. శెలవులకు ఇక్కడుంటారు అని వ్రాశాడు. అంది. నాకు ఒళ్ళు మండింది ఓహో ఇప్పటికా పిల్లలమీద ప్రేమా అదయినా ఇన్నాళ్ళకు ప్రేమ పుట్టుకొచ్చినట్లుంది. బుద్ధిలేకపోతే సరి. ఒకసారి పంపాలిట ఇన్నాళ్ళు ఎల్లా వున్నారో పిల్లలు నా గురించి తలచుకొంటున్నారో లేదో అనయినా కన్నప్రేమయినా లేకుండా వచ్చి చూడటం మాటలావుంచి ఒక్క ఉత్తరమయినా వ్రాశాడా! ఇప్పటికీ వాళ్ళకు పిల్లలు లేరుకాబోలు అందుకని ఈ పిల్లలు కావలసి వచ్చారు" అన్నాను. నా కసిని సరిగా వ్యక్తం చేయలేక లేదు రాధా... పిల్లల చదువులకు డబ్బు పంపుతాను అవసరమయితే వ్రాయి అనికూడా వ్రాశారు అంది. "ఇదిగో మాట మాటకు అతన్నల్లా సమర్థించకండి. డబ్బు పంపించినంత మాత్రాన పిల్లలకు తండ్రి ప్రేమ లభిస్తుందా! డబ్బుతో వెలకొనేబంధమా యిది. ఏమయినా సరే మీరు పిల్లల్ని పంపద్దు అతని డబ్బు మీరు తీసికొనవద్దు. ఇప్పుడిప్పుడు కొంచెం, కొంచెంబుద్ధి వస్తున్నట్లుగా వుంది. మీరు మాత్రం ఇప్పుడు పిల్లల్ని పంపద్దు. ఎలిజబెత్ కులాసాగా వుందా. వుండకేం చేస్తుంది! సాటిస్త్రీ జీవితంలో నిప్పులుపోసి' అన్నాను కోపంగా. మేరీ చిన్నగా నవ్వి "నామీద నీకున్న అభిమానానికి చాలా సంతోషం. పోనీలే రాధా...నాకేదో కని

నెత్తిమీద వుండటంతో ఇల్లా జరిగింది కాని దీనికి ఎవరూ బాధ్యులుకారు. ఎప్పటికయినా ఎవరిపాపం వాళ్ళకే తగులుతుంది. ఒక్కసారి పిల్లల్ని పంపుదా మనుకొన్నాను, నువ్వు వద్దంటున్నావు." అంది 'అవును మేరీ మీరుమాత్రం పంపద్దు నిజంగా ఆ మనిషికి పిల్లలమీద ప్రేమ కలిగితే అతనేవచ్చి మిమ్మల్ని, పిల్లల్ని తీసికెళతాడు. మీరుమాత్రం వదలకుండా వూరుకోండి అన్నా మేరీమాత్రం ఆగలేక పిల్చన్‌కు జవాబు వ్రాసింది.

మా పరీక్షలయినా మేమిద్దరం తరచూ కలుసుకుంటూనే వుండేవాళ్ళం. కలిసి సినిమాలకు షికార్లకు వెళ్లేవాళ్ళం. మేరీగురించి మా అమ్మగారితో చెబితే ఎంతో విచారించారు. మేరీ మాఇంట్లో మా అమ్మగారితో ఎంతో చనువుగావచ్చి మాట్లాడుతూ వుండేది. మా అమ్మగారు పిల్లల క్షేమం అడిగి "నీ కున్న ఆత్మవిశ్వాసంతో నీ భర్తను తప్పక కలుసుకుంటావమ్మా" అనేవారు.

ఒకరోజు ఉదయం 8 గం॥ మేరీ హడావిడిగా వచ్చి రాధా...తొందరగా తయారవు మనం ఈ రోజు ఒక చోటికి వెళ్ళాలి. అన్నివిషయాలు వెడుతూ దోవలో చెబుతాను అంటూ నన్ను తొందరు పెట్టేసింది. 15 నిమిషాల్లో స్నానంచేసి తయారయి మా అమ్మగారికి త్వరగా వచ్చేస్తానని చెప్పి బయలుదేరాను. రిక్షాఎక్కి వెడుతూంటే త్రోవలో చెప్పింది ప్రక్కనున్న చిన్న పల్లెటూరిలో ఒక గొప్ప జ్యోతిష్కుడున్నాడని అతను బాగా జ్యోతిష్యం చెపుతాడని మేరీకి ఎవరో చెప్పారుట. వాళ్ళ నాన్నగారికి మా యింటికి వెడుతున్నానని చెప్పి అసలు విషయం దాచి నన్ను తీసికొని ఆ జ్యోతిష్కుడ్ని కలుసుకుందామని వచ్చిందిట. ఆవిడ నమ్మకానికి నా కాశ్చర్యం వేసింది. "ఏమిటో మీ పిచ్చి మీ భర్తను మీరుతిరిగి కలుసుకుంటారా లేదా అనేగా మీ అనుమానం. ఆ శాస్త్రులుగారు మాత్రం ఏం చెప్తారు మీ కోరిక తప్పక నెరవేరుతుందని మిమ్మల్ని మీరిచ్చే డబ్బుకు సంతోష పెడతారు. అంతేగా అన్నాను." అదికాదు రాధా...ఏ పుటలో ఏ పాముందో. అతను నిజంగా బాగా చెపుతాడని విన్నాను. నా పిచ్చను, ఏమను నా కిల్లాంటి వాటిల్లో గట్టి నమ్మకంవుంది. ఆ శాస్త్రులుగారు ఏంచెప్పినా వినడానికి నేను సిద్ధంగానే వున్నాను. ఏ కష్టమయిన మాటయినా భరించే మనస్థైర్యం నాకుంది అంది మేరీ. సరే ఆవిడంతగా నమ్మే విషయంనేను కాదనడం ఎందుకు అనుకున్నాను. అంత చిన్న వూళ్లో ఆ శాస్త్రులుగారిల్లు కనుక్కోవడం ఏమంత కష్టమవలేదు. తీరామేమింటికివెళ్ళేసరికి అయనకాస్తా ఇంట్లోలేరు. అతను తిరిగి 12గంటలకుభోజనానికివస్తాడనితెలిసి బ్రతుకుజీవుడా అనుకొంటూ కొంతసేపలా ఊళ్ళో తిరిగొద్దామని రిక్షాలోనే అడుక్కోవున్న 4 సందులు రెండుమూడుసార్లు తిరిగ నాలుగవసారి తిరిగితే అపూర్వప్రజ లంపిరు ఇదేదో వింతమనిషి చూడ్డానికి వస్తారేమోనని భయమేసి కాసేపు కాలవగట్టునున్న మామిడితోటలో కూర్చుని సొత్తిగా 12 గంటలకు వెడితే ఆయనింకా భోజనంచేస్తూవుంటారను కొని ఎల్లాగో 12 30 గం॥ బయలుదేరి దోవలో వున్న ఒక చూరు కింద 4 బెంచిలతో వున్న చిన్న హోటలనబడే పాకలో కాసిని కాఫీఅనబడే వేడివేడి నీళ్ళు గొంతుకలో పోసుకుని తిరిగి ఆశాస్త్రులుగారిల్లు చేరుకొనేసరికి 1 గంటయింది నిన్ను కష్టపడుతున్నానేమో రాధా అంది మేరీ. అబ్బే పరవాలేదండీ నాక్కూడా ఏంచెబుతారోనని కుతూహలంగా వుంది. అన్నాను మమ్మల్ని చూసి అతను బయటకొచ్చి అరుగుమీద చాపేసి కూర్చోమన్నాడు. మేరీ అదివరకొకశాస్త్రులుగారికి పట్టిచ్చి వ్రాయించుకున్న జాతక చక్రం అతనికి చూపించింది. అతను అది క్రిందా మీద పరీక్షించి ఏవో లెక్కలేసుకుని మీకు సుమారు 6 ఏళ్ళనుండి ఏవో దుష్టగ్రహాలు పట్టుకొన్నాయి ఇంకొక రెండేళ్ళదాకా వదలవు. ఆ తరువాత ఆ దుష్టగ్రహాలు వదిలేయడంతో నీ జీవితం ఆనందంగా వుంటుంది. ఆపైనన్నీ శుభాలే కలుగుతాయి. మేరీ చెప్పకుండానే ఆమెకు ముగ్గురు పిల్లలని ప్రస్తుతం ఆమెభర్త ఆ దుష్టగ్రహాల దావివల్ల ఆమెకు దూరమయ్యాడని రెండుమూడేళ్ళలో ఆమె భర్తను కలుసుకోగలదని చెప్పాడు. అతను ఆ విషయం గ్రహించి నందుకు నేను ఆశ్చర్యపోయాను. అతను చెప్పింది నిజంగా జరుగుతుందేమోననిపించింది. మేరీ కాస్తంత కుదుటపడి ఆమె ఆనందంగా వుంటే సంతోషించేవాళ్ళల్లో నేను మొదటిదాన్ని! ఆరోజు ఇంటికెళ్ళేటప్పటికి మూడయింది. భోజనమయినా చెయ్యకుండా ఇప్పటిదాకా ఎక్కడికెళ్ళావని మాఅమ్మగారడిగితే అంతాచెప్పాను. పోనీలేఆమెజీవితంలో తిరిగి ఆనందం పొందగలిగితే మంచిదే. ఏమిటో భగవంతుడు మంచివాళ్ళకే కష్టాలు తెచ్చిపెడతాడు అన్నారు.



"నర్తకి"

చిత్రం:- కె.వి. రమణారావు

రిజల్ట్సు తెలిశాయి. మేమిద్దరం ప్యాసయ్యాము. మేరీకి ఆ వూళ్ళోనే ఒక స్కూల్లో టీచర్ ఉద్యోగం దొరికింది. మా వాళ్ళు నా పెళ్ళికోసం పెళ్ళికొడుకుల వేట ప్రారంభించారు. మేము పాడిన పాటను ఏడాది కష్టపడితే పాటను పెంచాక ఒక ఇంజనీర్ గారిని కొనుక్కోవలసి వచ్చింది. నా వివాహం కుదిరినందుకు మేరీ ఎంతో సంతోషించింది. పెళ్ళిరోజున నేను జడ కుట్టుకోను. అన్ని నగలు పెట్టుకోను అంటూ మా అమ్మగారితో. మా అక్కయ్యతోటీ వాదిస్తోంటే మేరీ వచ్చింది. మా అక్కయ్య మేరీతో "చూడండి మీ ప్రియ మిత్రురాలు ఏమివస్తు నన్ను సింపుల్‌గా వుండనీయండి అంటోంది. మీరయినా చెప్పండి బాబు' అంది. "ఏంరాధా... ఇప్పుడు నీ ఇష్టమేమి చెల్లదు. పెద్దవాళ్ళు చెప్పినట్లు వినాలిసిందే. ఆ తరువాత మీయిష్టం ఇప్పుడు మాత్రం మేం చెప్పినట్లు విను. అంటూ ఆవిడే స్వయంగా అలంకరిస్తోంటే కిక్కురు మనకుండా నోరు మూసుకున్నా! ఆ విధి అలంకరించిన విధం చూసి మా అమ్మగారు, అక్కయ్య ఆశ్చర్యపోయారు. బొట్టు దగ్గర నుండి మా సంప్రదాయానుసారంగా నన్ను అలంకరించింది. మా అమ్మగారు తృప్తిగా నన్నుచూసి చాలా బాగుందమ్మా నీ అలంకరణ, పెళ్ళికూతురంటే అల్లా వుండాలి అన్నారు. మేరి చిన్న అట్టపెట్టెలో నుండి ఒంటి ముత్యం వున్న ఉంగరం తీసి నా వేలికి తొడిగి "రాధా..... నీ వివాహ సందర్భంలో నా హృదయపూర్వకంగా నీకిచ్చే కానుక అంది. ఆవిడ అభిమానానికి నకళ్ళమ్మట నీళ్లు తిరిగాయి. ఆమె చేతులు తీసికొని నా కళ్ళకద్దుకున్నాను. అదేమి విచిత్రమో. మా యీ అనుబంధం ఈ జన్మది కాదేమో ననిపించింది. మా ఇద్దరి అభిమానను ఆత్మీయతా చూసి మా అమ్మ గారు, అక్కయ్య ఆశ్చర్యపోయారు. ఎన్ని సార్లు చెప్పినా మా ఇంట్లో భోజనంచేయలేదు ఈ రోజు మీరు పిల్లలు ఇక్కడ భోజనం చేయకపోతే వప్పుకోనన్నాను. నీ వివాహం కాబట్టి ఈరోజు మీ ఇంట్లో తప్పకుండా భోంచేస్తానంది.

నేను వివాహమయి శ్రీవారితో వెళ్ళిపోతుంటే ఎక్కువ బాధపడింది మేరి. నాకు కూడా ఏమిటో ఆమెను విడిచి వెళ్ళిపోతూంటే నా ప్రియమయిన వస్తువును నన్ను బలవంతంగా వేరు చేస్తున్నట్లనిపించింది. ఆమె కన్నీళ్ళతో నన్ను కౌగలించుకొని రాధా...నాకు. నా బాధామయ జీవితానికి నీ స్నేహం ఎంతో కాంతి నిచ్చింది. నువ్వు దూరమవుతోంటే నాకెంత బాధగా వుందీ కూడా వ్యక్తం చేయలేక పోతున్నాను. కాని నీవు సంతోషంతో మీ శ్రీవారితో నూతన జీవితంలో అడుగెడుతున్నావు.

## లూజ్ మేరి

నిన్ను ఆనందంగా మనస్ఫూర్తిగా నీ నూతన జీవితం పూలబాటగా మారాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నాను. నువ్వు మాత్రం నీ ప్రియ స్నేహితురాల్ని మర్చిపోకుండా అప్పుడప్పుడు గుర్తు చేసుకొంటూ ఉత్తరాలు వ్రాస్తావు కదూ? నీ ఉత్తరాలు చూసుకొని నిన్ను చూసినట్లు ఆనందిస్తా. నన్ను మర్చిపోవు కదూ అంది. నేను దుఃఖంతో ఏమీ మాట్లాడలేక తప్పక ఉత్తరాలు రాస్తానని చెప్పి శ్రీవారితో వెళ్ళిపోయాను. ఆ రోజు ఆమెను స్టేషన్‌లో చూసిన శ్రీవారు ఎవరని అడిగితే ఆమె గురించి అంతా చెప్పాను. వారుకూడా ఎంతో బాధపడ్డారు ఆమె కథ విని.

నేను. మేరీ తరచు ఉత్తరాలు వ్రాసుకొంటూ వుండేవాళ్ళం. ఈ మధ్య కాలంలో విల్సన్ రెండు మూడు ఉత్తరాలు వ్రాశాడని పిల్లల్ని చూడాలని వుందని ఒక్కసారి పంపమని వ్రాశాడని వ్రాసింది. కొంతకాలం తరువాత ఆమె వద్ద నుండి ఉత్తరాలు రావడం మానేశాయి. నేను ఎన్ని ఉత్తరాలు వ్రాసినా జవాబు లేదు. మేరీ విషయం ఏమయిందని మా అమ్మగారికి వ్రాస్తే మేరి ఊళ్ళోనే లేదని వ్రాశారు. ఏమయిందా అని ఆశ్చర్యపోయాను.

కొంత కాలానికి మేరి వద్దనుండి ఒక బరువయిన కవరు వచ్చింది. అది విశాఖపట్నం నుండి రావటం చూసి అయితే మేరీ విల్సన్ వద్దకెళ్ళిందన్నమాట అనుకుంటూ ఆత్రంగా కవరు చించి చదవటం మొదలెట్టాను. విల్సన్ కొన్ని రోజుల క్రితం నా దగర కొచ్చాడు. అతని పిచ్చి వాలకం చూసి చాలా భయపడ్డాను. మేరీ నా రాక నీకాశ్చర్యం కలిగించవచ్చు! నీవు నా ఉత్తరానికి జవాబులో నీ పరిస్థితులు, నీ ఉద్యోగం గూర్చి వ్రాయకపోయినా తెలుసుకున్నాను. నేను జీవితంలో దేవత లాంటి నిన్ను పోగొట్టుకొని ఎంతగానో నష్టపోయాను. మనిషి విలువ ఆ మనిషి దూరమయితేగాని తెలియదేమో! మేరీ నన్నింత కాలం ఏదో మోహం నా వివేకాన్ని నాశనం చేసింది. ఆ మోహం వీడి నా వివేకం ఇప్పటికి బయటపడింది. నిజం చెబుతున్నాను మేరీ నీవంటే అప్పుడుకాదు ఎప్పటికి అయిష్టం లేదు. నీ మీద నాకెనలేని ప్రేమని. నీవు లేందే బ్రతుకలేనని ఇప్పటికి తెలుసుకొన్నాను. నిన్ను ఇంట్లోంచి వెళ్ళమన్నానే కాని, నా హృదయంలోనుండి నిన్ను తీసివేయలేకపోయాను. ఎలిజబెత్‌ను ఇంట్లో వుంచుకొన్నానే కాని ఆమెను నేను వివాహం చేసుకోలేదు. ఆమె అందానికి దాసుడ్నయి పోయాను. ఆమె నా జీవితంలో చక్కని గుణపాఠం నేర్పింది. ఆనీచురాలి దుర్గుణాల వల్ల నీ సుగుణాలు, మంచితనం నాకు బాగా తెలిశాయి. ఆమె ఈ విధంగా మేలే చేసిందేమో. మళ్ళీ జీవితంలో అల్లాంటి పొరపాటు చేయకుండా ఒకమంచి గుణపాఠం నేర్పించి ఆఫీసులో క్రొత్తగా వచ్చిన ఆఫీసర్‌తో వెళ్ళిపోతూ నేను నిన్ను వివాహం చేసికొన్న భార్యనుకాదు నీ దగ్గర వుండటానికి, నాజీవితంలో ఇంకా సుఖంపొందే అవకాశం నా కొచ్చింది నేనింక ఇక్కడ వుండనంటూ వెళ్ళిపోయింది. నేను నిన్ను నిర్దాక్షిణ్యంగా వెళ్ళగొట్టినా నా మీద కోపంలేకుండా నేను వ్రాసిన ఉత్తరాలకు జవాబిస్తూ పిల్లల్ని చూసుకుంటూ ఎంతో ఓర్పుగా సహించావు. నిన్ను క్షమించమని అడగడానికి కూడా సిగ్గుగా వుంది. అందుక్కూడా అర్హుడిని కాదు. అయినాసరే నిన్ను నాతో రమ్మని అర్థించడానికి వచ్చాను. మేరీ నా అభ్యర్థనను త్రోసేయక పిల్లలు, నీవు నాతో వచ్చేయండి ఇంట్లో ఇక నుండి నీ యిష్టప్రకారమే అన్నీ జరుగుతాయి. జీవితంలో ఇల్లాంటి పొరపాటు ఎప్పుడూ చెయ్యనని ప్రమాణంచేస్తున్నాను అన్నాడు. అలా అనకు విల్సన్ నా యింటికి నన్ను రమ్మని అంతలా బ్రతిమాలడం ఎందుకు! ఎప్పటికయినా నీ పిలుపు కోసమే నేను నిరీక్షిస్తున్నాను. ఆ క్షణం కోసమే నేను చూస్తున్నాను. కాని నా జీవితంలో మళ్ళీ అటువంటి సంఘటన జరిగితే నేను తట్టుకోలేను ఇప్పుడిలాగయినా జీవిస్తున్నాను. కాని అప్పుడు నా ప్రాణం ఇంక నిలవదు నేను జీవించలేను. అన్నా లేదు మేరీనేను పిల్లలమీద ప్రమాణం చేసి చెపుతున్నాను. నిన్ను నా జీవితంలో విడిచి పెట్టను. దేవుడు నాకు అపూర్వంగా ప్రసాదించిన కానుకవు నువ్వు. ఇదంతా పీడకలగా అనుకొని దయచేసి మనింటికొచ్చేయి మేరి అన్నాడు. రాధా ఒకసారి మనం శాస్త్రులుగారింటికి వెళ్ళి నా జాతకం చూపిస్తే ఏమన్నారో గుర్తుందా! అతను చెప్పింది అక్షరాల నిజం. ఆ దుష్టగ్రహాలు మమ్మల్ని విడిచిపెట్టాయి నానమ్మకాలు వమ్ముకాలేదు చూశావా రాధా. నా నమ్మకాలు పిచ్చివని కొట్టేశావు. మొదటి నుండి నేను నమ్మిన నా నమ్మకాలు నాకు జీవితంలో తిరిగి సంతోషం కూర్చగలిగాయి. ఇప్పటికయినా నీకు కొంచెమయినా జ్యోతిష్యం మీద నమ్మకం కుదిరిందనుకొంటా! ఈవిషయం విని నీవెంతో సంతోషిస్తావని నాకు తెలుసు. ఇంతకాలం ఉత్తరాలు వ్రాయనందుకేమి అనుకోవద్దు రాధా.. నీకు నేనెప్పుడో చెప్పేదాన్ని కదా.. విల్సన్ రమ్మని పిలిస్తే వెళ్ళిపోతానని. అల్లాగే నా యింటికినేను వచ్చేశాను. ఇంత జరిగినావిల్సన్ మీదప్రేమేకాని కోపం నాకెప్పుడూ లేదు. పిల్లలు క్షేమం. మీ శ్రీవారినడిగినట్లు చెప్పు. ఇప్పటికే మయినా ప్రొడక్షన్ మొదలెటావా లేదా? వెంటనే క్రింద అడ్రస్‌కు జవాబు వ్రాయి. అంటూ ఇంకా అక్కడ విశేషాలతో వ్రాసింది మేరీ. మేరి ఆత్మ విశ్వాసంతో ఆమె జీవితంలో గెలిచింది. ఆమె మంచితనం. నిష్కల్మష హృదయం. స్నేహశీలత్వం ఆమె జీవితాన్ని తిరిగి చిగుర్చగలిగాయి. ఆమె కాపురం కుదుటబడి, ఆమె మనోభీష్టం నెరవేరి. ఆమె ఆనందంగా వుందన్న విషయం విని నా ఆనందానికి అంతులేకపోయింది. కళ్ళమ్మట కురిసిన ఆనంద బాష్పాలు తుడుచుకుంటూ శ్రీవారికా వార్త ఎప్పుడు చెబుదామా అని వారి రాకకోసం ఎదురు చూస్తూ కూర్చున్నాను.

## దానంతట అదే ఆగే బస్సు

ఇకనుంచి బస్సు డ్రైవరు కొంచెం కునికిపాటు పడ్డాకూడా ప్యాసింజెర్లు భయపడనక్కరలేదు. అలాంటి పరిస్థితిలో బస్సు దానంతట అదే ఆగిపోయే కొత్తరకం ఆటోమేటిక్ ఏర్పాటును జార్జియన్ ఇంజనీరు ఎమ్ యాస్లాష్‌విలి కనిపెట్టాడు స్టీరింగు మీద డ్రైవరు పట్టు సడలగానే చక్రానికి లోపలి కైవారంలో అమర్చబడి వుండే ఒక ప్రత్యేకమైన రింగు వదులు అవుతుంది వెంటనే ఒక శబ్ద సంకేతం వస్తుంది అది రాగానే ఇంజనులో ఇగ్నిషియన్ ఏర్పాటు పనిచేయడం మానేస్తుంది. ఇంజను ఆగిపోతుంది మరో రెండు మూడు సెకనులలో కనక డ్రైవరు అది తెలుసుకుని పనిచేయకపోతే బస్సు చక్రాలకు బ్రేకులు వాటంతటవే పడిపోతాయి బస్సు నిలబడిపోతుంది డ్రైవరు మళ్ళీ స్టీరింగును గట్టిగా అదిమిపట్టుకొంటే యీ ఆటో బ్రేకు పనిచేయదు.

ఈ ఆటోమేటిక్ సాధనం పరీక్షింపబడింది నమ్మకమైనదేనని రుజువైంది. దీనిని అమర్చడానికి ఎక్కువ ఖర్చుకూడా కాదు బస్సు డ్రైవర్లకు అది ఒక నమ్మకమైన సహాయకారిగా వుంటుంది.